# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 । 18, ఫిబ్రవరి, 2015

ప్రముఖ సినీ నిర్మాత డా.దగ్గుబాటి రామానాయుడు అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శతాధిక చిత్రాలను నిర్మించి ప్రపంచ రికార్డును నెలకొల్పిన రామానాయుడు, తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో స్థిరపడడానికి కృ షి చేశాడని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కేవలం తెలుగులోనే కాకుండా అనేక భారతీయ భాషల్లో కూడా చిత్రాలు నిర్మించారని, ఎంతోమంది కొత్త నటీ నటులకు, సాంకేతిక నిపుణులకు అవకాశాలు కల్పించి ప్రొత్సహించారన్నారు. అద్భుత సృజనాత్మకత, చక్కటి కార్యాచరణతో సినీ రంగంలో తన ప్రస్తానం కొనసాగించారన్నారు. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించిన ప్రేమాభిషేకం, రాముడు భీముడు, ప్రేమ్‌నగర్ తదితర చిత్రాలు ఆయన అభిరుచికి అద్దం పడతాయని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన అవార్డులతో పాటు ప్రజలు చూపించిన అభిమానం రామానాయుడును అమరుడిగా నిలుపుతాయన్నారు. ఆయన మరణం యావత్ సినీ ప్రపంచానికి తీరని లోటన్నారు. రామానాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం